# కావవే మహానుభావ

**తాళం:** ఆది తాళం **క్రియలు: 8**

**<u>పల్లవి:</u>** కావవే మహానుభావ కరుణతో ఈ దంపతులను

**<u>చరణం 1:</u>** పుత్రమిత్ర బంధువులతో పూర్ణాయుర్దాయువులతో______2
ధాత్రియందు నీదుకీర్తి ధన్యునిగా నుండజేసి______2

సా ప మ ద ప స̇ ని ని స̇ మ మ ద ప మ మ ప ద ని
॥కావవే మహానుభావ॥

**<u>చరణం 2:</u>** భూవలయము నందు సకల భోగ భాగ్యములను ఇచ్చి______2
బాగుగాను నీదు పాద భక్తి స్థిరముగాను జేసి______2

సా ప మ ద ప స̇ ని ని స̇ మ మ ద ప మ మ ప ద ని
॥కావవే మహానుభావ॥

**<u>చరణం 3:</u>** సాగర శయనా కరుణా సాగర గంభీర సుగుణ______2
సాగరంబు దాటవేసి సర్వవేళలందు తోడై______2

సా ప మ ద ప స̇ ని ని స̇ మ మ ద ప మ మ ప ద ని
॥కావవే మహానుభావ॥